క్లుప్తంగా

గీత కార్మికులకు సన్మానం


సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని రంగనాయకుల గుట్ట సమీపంలో బుధవారం పూదరి చిన్న సమ్మయ్య వృత్తిలో భాగంగా కల్లు తీస్తున్నండగా మోకు జారడంతో తాటిచెట్టుపై మధ్యలో ఇరుక్కోవడంతో గమనించిన తోటి గీత కార్మికులు చీకట్ల శ్రీనివాస్, శ్రీపతి అనిల్, పూదరి సదానందం, శ్రీపతి ప్రసాద్ అతడిని కాపాడారు. దీంతో గురువారం గీత కార్మికులను బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, తాటి చెట్లు ఎక్కేందుకు ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గంగుషెట్టి రాజు, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వోడ్నాల చంద్రిక, నాయకులు వోడ్నాల విజయ్, కలిపాక వెంకటేశ్, గుర్రం సంతోష్ గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ నిర్వహణ


పరీక్ష పత్రాన్ని విడుదల చేస్తున్న సీఐ రమేశ్

హుజూరాబాద్: పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ ఏర్పాటుచేయగా టౌన్ సీఐ బొల్లం రమేశ్ హాజరై పరీక్షపత్రాన్ని విడుదలచేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థిసంఘం ఇలాంటి మోడల్ పేపర్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, జిల్లాఉపాధ్యక్షుడు పాడిశెట్టి అభిలాశ్, డైరెక్టర్స్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ ప్రతినిధులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కర్ర ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా అట్ల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా రాంపల్లి శ్రీనివాస్, వీపీ–1గా మచ్చ గంగయ్య, వీపీ–2గా దుండ్ర మల్లారెడ్డి, ఎల్‌సీఐఎఫ్‌గా చాడ దామోదర్‌రెడ్డి, పీఆర్‌వోగా ముదుగంటి చంద్రశేఖర్‌రెడ్డి, బీవోడీగా కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కొడిమ్యాల వెంకటరమణ, ముదుగంటి రాజిరెడ్డి, ముదుగంటి సత్యనారాయణరెడ్డి, పీచు విలాస్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి, మోర కేతలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుకే


డ్రంకెన్ డ్రైవ్ చేపడుతున్న ఎస్సై రాజేశ్

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ ఆర్‌అండ్‌బీ రహదారిపై చిగురుమామిడి ఎస్సై సామల రాజేశ్ సిబ్బందితో డ్రంకెన్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు మద్యంతాగి వాహనాలు నడిపితే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మద్యంతాగి వాహనాలు నడుపుతూ పలుమార్లు కేసుల్లో చిక్కిన వారు జైలుకెళ్లక తప్పదన్నారు. ఈ సందర్భంగా మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సైతెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి, హోంగార్డు సమ్మయ్య ఉన్నారు.

రెండు సెల్ ఫోన్లు అప్పగింత

మానకొండూర్: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన రామగిరి వేణు మానకొండూర్‌కు చెందిన వీణవంక రాజమౌళి ఇటీవల తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకోగా, ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసిన సీఈఐఆర్ యాప్ ద్వారా పోలీసులు సెల్‌ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాధితులకు సెల్‌ఫోన్‌లను సీఐ రాజకుమార్ అందించారు. కార్యక్రమంలో రైటర్ శ్రీనివాస్, కానిస్టేబుల్ తిరుపతి పాల్గొన్నారు.

సెట్‌బ్యాక్ పనులు చేపట్టాలి

రామడుగు: మండలకేంద్రం రామడుగులో ప్రధాన రహదారి వెంట ఈద్గా వద్ద ప్రహరీ నిర్మాణం సెట్ బ్యాక్‌చేయాలని జీపీ కార్యదర్శి రేవంత్‌రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందించారు. సెట్‌బ్యాక్ లేకుండా నిర్మిస్తున్నారని హద్దులు ఏర్పాటుచేసి పనులు జరిగేలా చూడాలని వినతిపత్రంలో కోరారు.


గన్నేరువరంలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీమాల


నవాబుపేట్‌లో నేలవాలిన పంటను పరిశీలిస్తున్న ఏవో రంజిత్‌కుమార్

దెబ్బతిన్న పంటల పరిశీలన

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్, ఉల్లంపల్లి గ్రామాల్లో అకాల వర్షం ఈదురు గాలులకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, మామిడి తోటలను ఏవో కె. రంజిత్‌కుమార్ పరిశీలించారు. గురువారం ఆయన తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాలతో నష్టపోయిన ప్రతిపంటను నమోదుచేస్తామన్నారు. రైతులు అధైర్యపడొద్దన్నారు. ఆయనవెంట నవాబుపేట్ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్‌కుమార్, ఉల్లంపల్లి రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ పత్తేం రవీందర్, ఎంపీటీసీ రమేశ్, ఏఈవో శ్రీనివాస్, రైతులు రెండు గ్రామస్తులు ఉన్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం

గన్నేరువరం: అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు పరిహారం ప్రభుత్వం అందిస్తోందని మండల ప్రత్యేకాధికారి శ్రీమాల తెలిపారు. ఈ సందర్భంగా చొక్కారావుపల్లె, గన్నేరువరం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలు, నష్టపోయిన పంటలను గురువారం పరిశీలించారు. 33 శాతంకంటే ఎక్కువ నష్టపోయిన పంటలకు మాత్రమే పరిహా రం వర్తిస్తోందన్నారు. చొక్కారావుపల్లెలో కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఏఈవోలు నష్టపోయిన పంటల వివరాలను నమోదు చేసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఏవో కిరణ్మయి, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి, నాయకులు పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, ఏఈవో ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు


చిగురుమామిడిలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న జేసీ శ్యాంప్రసాద్‌లాల్

చిగురుమామిడి: మండలకేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ ఆకస్మిక తనిఖీచేశారు. గురువారం ఆయన తహసీల్దార్ ముబిన్‌అహ్మద్‌తో కలిసి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షాలకు రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ అన్ని చర్యలు తీసుకున్నా ధాన్యం తడిస్తే చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ఏగ్రేడ్ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏపీఎం మట్టేల సంపత్, స్థానిక సర్పంచ్ బి.లక్ష్మణ్, సీసీ డి.సత్యం, రైతులు, కమిటీ సభ్యులు తదితరులున్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట మార్కెట్‌యార్డులో రామడుగు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం గోపాల్‌రావుపేట మార్కెట్‌కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్నిఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చాడ ప్రభాకర్‌రెడ్డి, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు అనిల్‌కుమార్, మల్లేశం, భవానీసురేశ్ తిరుపతి, రాజేశం, మోహన్, గంగయ్య, హరికృష్ణ, లచ్చయ్య,కార్యదర్శి మల్లేశం, మాజీ ఎంపీపీ దుర్గం రాజేశం తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో హరిసింగ్


ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీచైర్మన్ తిరుపతి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

హుజూరాబాద్: ధాన్యం కొనగోళ్లు వేగవంతం చేయాలని ఆర్డీవో హరిసింగ్ అన్నారు. గురువారం పట్టణ శివారులోని పర్కాల్ క్రాస్‌రోడ్డులోని ఓ రైస్‌మిల్లులో రైతులతో మాట్లాడారు. పంటనష్ట వివరాలను, ఇబ్బందులను, ధాన్యం తూకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.. రైతులు ఆందోళనకు గురికావొద్దన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేస్తామన్నారు. పంటనష్టం వివరాలు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

ఆటపాటలతో కూడిన విద్య అందిస్తున్నాం

చొప్పదండి: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య, పోషకాహారం అందిస్తున్నారని, గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ కౌన్సిలర్ భూమేశ్, సూపర్‌వైజర్ రమాదేవి కోరారు. మండలంలోని వెదురుగట్టలో గురువారం ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. పోషకాహారం ప్రాధాన్యతను తల్లులకు వివరించారు. అసెస్మెంట్ కార్డుల వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రీస్కూల్‌పై అవగాహన

రామడుగు: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్‌పై తల్లులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద ప్రీస్కూల్ అంగన్‌వాడీకేంద్రంలో నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న జయప్రద

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సైదాపూర్: మండలంలోని వెన్నంపల్లికి చెందిన మ్యాకల రాజయ్య కరీంనగర్ 1వ టౌన్ పోలీస్‌స్టేషన్ ముందునుంచి నడుచుకుంటూ వెళ్తుండగా పక్కనుంచి వెళ్తున్న వ్యక్తి బైక్ తగలడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. రాజయ్యను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించగా చికిత్సపొంది ఇంటికి చేరాడు. ఈక్రమంలో గురువారం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఉదయం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

తిమ్మాపూర్: మండలంలోని కొత్తపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మార్క మొగిలి(60) తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామ శివారులో రోడ్డుపక్కన మొగిలి తాటి ముంజలు అమ్ముతూ ఉపాధి పొందుతున్నాడు. గురువారం మధ్యాహ్నం తాటి ముంజలు తీసుకుని రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు వెంటనే కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై విచారణ జరుపుతున్నట్లు ఎల్‌ఎండీ ఎస్సై ప్రమోద్‌రెడ్డి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

29న రౌండ్ టేబుల్ సమావేశం

గన్నేరువరం: సీపీఎస్ విధానంపై ఈనెల 29న హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా గుండ్లపల్లిలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 1.75 లక్షలమంది సీపీఎస్ ఉద్యోగులు పెన్షన్ సౌకర్యం లేక, భవిష్యత్‌పై భద్రత లేక ఆందోళన చెందుతున్నారన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి రాష్ట్రంలోని అన్నీ రాజకీయ పార్టీల అధ్యక్షులు, మేధావులు హాజరవుతున్నారని సీపీఎస్ ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఇటీవల విషజ్వరాల బారిన పడిన విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ సభ్యు లు ఓరుగంటి ఆనంద్ పాఠశాలను సందర్శించి పూ ర్తివివరాలు సేకరించి ఫుడ్ కమిషన్ దృష్టికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేశారు. ఈ ఘటనపై ఫుడ్ క మిషన్ స్కూల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించింది.

మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేస్తాం

చొప్పదండి: వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం త్వరలోనే ఏర్పాటు చేస్తామని చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రభుత్వ మద్దతు ధర రూ. 1,952లకు క్వింటాలు మొక్కజొన్న కొనుగోలు చేస్తామన్నారు. మొక్కజొన్న పండించిన రైతులు మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవద్దని సూచించారు. మొక్కజొన్న కేంద్రం మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈటలను కలిసిన గౌడ సంఘం నాయకులు

జమ్మికుంట: మండలంలోని మడిపల్లికి చెందిన గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మే 21 నుంచి 24 వరకు మడిపల్లిలో నిర్వహించే రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల పండుగకు హాజరుకావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. పుష్ప గుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు నాగపూరి రాజమల్లు, పల్లెర కొమురయ్య, పబ్బు కృష్ణమూర్తి, నాగపూరి సదానందం, ఒల్లాల మల్లేశ్, బోనగాని రమేశ్ తదితరులు ఉన్నారు.

ఈనెల30న పౌరహక్కుల దినోత్సవం

శంకరపట్నం: ఈనెల30న మండంలోని ధర్మారం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌రావు తెలిపారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల జాతులపై అంటరానితనం నిర్మూళనకు నిర్వహించే సమావేశానికి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిదులు, అంబేద్కర్ సంఘం నాయకులు హాజరుకావాలని కోరారు.

వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో స్పందన యువసేన స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో గురువారం అంబేడ్కర్ జయంతి వేడుకల సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు


వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్/జమ్మికుంట/ఇల్లందకుంట: తిమ్మాపూర్ మండలంలోని నర్సింగాపూర్, నేదునూరు గ్రామంలో కంటివెలుగు వైద్యశిబిరాన్ని సర్పంచ్‌లు తోట మమత, వడ్లూరి శంకర్, జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, ఇల్లందకుంట మండలంలోని మల్లివానిపల్లి గ్రామంలో 'కంటివెలుగు' కార్యక్రమాన్ని సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ సంజీవరెడ్డి ప్రారంభించారు. కంటి సమస్యల నివారణకు ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని 18ఏళ్ల పైబడిన వారు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటివెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'అధికార, అహంకారంతో మాట్లాడితే ఊరుకోం'


మాట్లాడుతున్న పత్తికృష్ణారెడ్డి

జమ్మికుంట: అధికారం, అహంకారంతో కాంగ్రెస్ కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఆయన స్వగృహంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల హుజూరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలపై అనవసరమైన మాటలు మాట్లాడరని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ప్రజలకు సేవచేస్తే ప్రజలు గుర్తిస్తారన్నారు. జిల్లాలో రైతులు ధాన్యం, వడ్లు రాలిపోయి ఇబ్బందుల్లో పడితే బీఆర్‌ఎస్ నాయకులు డీజేలు, డ్యాన్సులు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న నష్టపరిహారం ఇవ్వలేదని, అకాల వర్షంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు పూదరి రేణుక, సీనియర్ నాయకులు మేకల తిరుపతి, పింగిళి రాకేశ్, సుంకరి రమేశ్, సలీం, చిట్యాల శంకర్, మేకల సురేశ్, ముద్దమల్ల రవీందర్, యూత్ నాయకులు సజ్జు, ఇమ్రాన్, మహేశ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'టాస్క్' ఉద్యోగ అవకాశాలు వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న కోఆర్డినేటర్ గంగాప్రసాద్

హుజూరాబాద్‌రూరల్: టాస్క్ ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలని టాస్క్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గంగాప్రసాద్ సూచించారు. గురువారం మండలంలోని సింగపూర్‌లోని వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎస్. హనుమకుమార్ అధ్యక్షతన 'లక్ష్యంపై దృష్టి' అనే అంశంపై మూడు రోజులు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నేషనల్ కంపెనీలు నైపుణ్యం గల విద్యార్థుల కోసం అన్వేషిస్తున్నారని దానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమకుమార్, టాస్క్ కోఆర్డినేటర్ కోమాకుల శ్రీనివాస్, టాస్క్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తాళ్లపల్లి అజయ్, టాస్క్‌కమిటీ సభ్యులు ఎస్. రజిత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలవద్దకే ఆర్టీసీ సేవలు


అవగాహన కల్పిస్తున్న డీఎం వెంకటేశ్వర్లు

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్‌లో హుస్నాబాద్ ఆర్టీసీ డిపో అధికారులు ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని వికలాంగులకు అక్కడే బస్‌పాస్‌లు అందించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్టీసీడిపో మేనేజర్‌సీహెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజలు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీరోజు ప్రయాణించేవారికి బస్‌పాస్‌లు అందిస్తున్నామని శుభ, అశుభ కార్యాలకు ఆర్టీసీ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, కండక్టర్ జనార్దన్‌రెడ్డి, డ్రైవర్ సుధాకర్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ


శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

చిగురుమామిడి: మండలంలోని ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి గ్రామాల్లో శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ (బొడ్రాయి) దేవతా విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. గురువారం రెండు గ్రామాల్లో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో భూమిపూజ చేశారు. డప్పుచప్పుల్లతో గ్రామాల్లోని వివిధ ఆలయాలను సందర్శిస్తూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు సన్నీల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్,ఉపసర్పంచ్‌లు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు బద్దం సంతోష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వడ్లకొండ నరేందర్‌రెడ్డి, గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు కలువల రాజేశ్వర్‌రెడ్డి, సింగిరెడ్డి పెద్దరాజిరెడ్డి, బాల్‌రెడ్డి, సాంబయ్య, రాజయ్య, శంకర్, వెంకటస్వామి, మాజీ సర్పంచ్‌లు మొండయ్య, సువర్ణాచారి, మంద రాజయ్య, భూమయ్య, గ్రామస్తులు హాజరయ్యారు.

ఓటరు నమోదును వేగంగా చేపట్టాలి


మాట్లాడుతున్న ప్రియాంక కర్ణన్

మానకొండూర్‌రూరల్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులతో, గురువారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రియాంక కర్ణన్ హాజరై మాట్లాడారు. బీఎల్‌ఓలు ప్రతి ఒక్కరూ ఓటరునమోదు ప్రక్రియ సక్రమంగా, వేగంగా చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఓటర్ల నుంచి అభ్యర్థనలు స్వీకరించడం, కొత్తవారి పేర్లను నమోదు చేయడం, తప్పు ఒప్పులను సరిచేయడం, పేర్లను తొలగిండం వాటిని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్‌బూత్‌లు సక్రమంగాలేని ప్రాంతాల్లో కొత్తవాటిని ఏర్పాటుచేయాలన్నారు. రాజకీయనాయకులు, అధికారులు సమన్వయంతో ఓటరు నమోదును విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఆధార్‌లింక్ అనుసంధానం 90శాతం పూర్తవడంతో అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు లక్ష్మారెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ, విజయలక్ష్మి, సమీన, వివిధ మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


గురువులతో పూర్వ విద్యార్థులు

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి జెడ్పీపాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 1992–1993లో ఎస్సెస్సీ చదివిన 47 మంది విద్యార్థులు తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజన, ఉపసర్పంచ్ సంపత్, ఉపాధ్యాయులు కిషన్‌రెడ్డి, సత్యనారాయణరాజు, పరందాములు, అబ్బు, లింగయ్య, రమేశ్, పూర్వవిద్యార్థులు మల్లయ్య, తిరుపతి, శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.